పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాయత్రీహిల్స్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ అజయ్ యాదవ్,కార్పొరేటర్లు.నాయకులు

బోడుప్పల్, సెప్టెంబర్3: బోడుప్పల్ బల్దియా పరిధిలోని పార్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ వెల్లడించారు. మంగళవారం నగరపరిధిలోని 23వ డివిజన్ గాయత్రీహిల్స్, వాసవీనగర్ కాలనీ పార్కు పనులను స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వెస్ట్ జ్యోతినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్,పార్కు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహరెడ్డి, నాయకులు యాదగిరి, విశ్వంగుప్త మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఎదుట అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక కళాబృందం

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 3 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ సూచించారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక కళాబృందం ఆధ్వర్వంలో పరిసరాల పరిశుభ్రతపై పాటలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఆరుబయట పడుయకుండా చెత్త ఆటోలలో వేసేలా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగమణి, మేనేజర్ వెంకటేశం, మున్సిపల్ అధికారులు ప్రభు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరదముంపు రాకుండా చర్యలు

అల్వాల్ డివిజన్ రెడ్డి ఎన్‌క్లేవ్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 3: వరదముంపు సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రెడ్డి ఎన్‌క్లేవ్‌లో డ్రైనేజీ సమస్యలను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రామరావు, సాజీద్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

బాధితులకు సెల్‌ఫోన్లను అప్పగిస్తున్న సీఐ శ్రీనాథ్, సిబ్బంది

శామీర్‌పేట, సెప్టెంబర్ 3: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను శామీర్‌పేట పోలీసులు నలుగురు బాధితులకు అప్పగించారు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వివిధ సందర్భాల్లో మండల ప్రజలు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ద్వారా వాటిని రికవరీ చేసి బాధితులకు మంగళవారం అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ ఈ ఏడాదిలో మొత్తం 19 సెల్‌ఫోన్లు మిస్సింగ్ ఫిర్యాదులు రాగా వాటిలో 11 ఫోన్స్‌ను కనిపెట్టి రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు వివరించారు.

ఇండ్లు కూలిన వారికి పరిహారం అందిస్తాం

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేఆర్‌నగర్‌లో ఓ కుటుంబానికి భరోసా ఇస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి, సెప్టెంబర్ 3: ఇండ్లు కూలిన వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందజేయడానికి కృషి చేస్తామని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేఆర్ నగర్ బస్తీలో నివసిస్తున్న వృద్ధులు పోచయ్య, సిద్దమ్మ ఇంటి ప్రహరీ కూలి ఇండ్లు ప్రమాదంగా మారడంతో నిరాశ్రయులైన వారిని కార్పొరేటర్ కలిసి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ నష్ట పరిహారం నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ రెడ్డి, డీఈ లౌక్య, బాబు, తరుపతి, కిషోర్, వెంకట్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

రామంతాపూర్,సెప్టెంబర్ 3: నాచారం సాయినగర్ రెండురోజులుగా కురిసిన వర్షాలకు వర్షపునీరు నిలువడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ మంగళవారం మున్సిపల్ మాన్‌సూన్ సిబ్బంది సహాయంతో సమస్యను పరిష్కరించారు. నాలాలలో మట్టి పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తిందన్నారు. డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు.సాయినగర్‌లో మిగిలిన భూగర్భ డ్రైనేజీ పనులు వినాయక చవితి అయిపోగానే ప్రారంభిస్తామన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ ఏఈ రూప,స్రవంతి,విజయకుమార్,రాకేశ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

నాచారం సాయినగర్ నాలాలో పేరుకుపోయిన మట్టి తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

కాప్రా చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి సర్కిల్ సఫిల్‌గూడ చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి

నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

- చెరువుల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేయర్, కార్పొరేటర్లు
- మండపాల నిర్వాహకులతో పోలీసు ఉన్నతాధికారుల సమావేశం

కాప్రా, సెప్టెంబర్ 3: వినాయక నవరాత్రులు,నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. కాప్రా చెరువు వద్ద వినాయక నిమజ్జనాలకోసం వివిధ విభాగాల అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల వద్ద భద్రతా ఏర్పాట్లతో పాటు, ఎలాంటి అవాంఛనీయ ఘటలను జరుగకుండా చర్యలు చేపట్టాలని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ అంజయ్యకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు, నాయకులు, స్థానికులు ఉన్నారు.

నిమజ్జనాన్ని సజావుగా జరిపిస్తాం..

మల్కాజిగిరి: వినాయక విగ్రహాల నిమజ్జనం సజావుగా జరి పిస్తామని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ సఫి ల్‌గూడ చెరువులో విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను అధికారులతో మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయాలని సూచించారు. చెరువు వద్ద ఫ్లడ్‌లైట్లు, బారీకేడ్లు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిజాస్టర్ మేనేజ్ మెంట్ టీం అందుబాటులో పెడుతామన్నారు. నిమజ్జనం కొలనులో సరిపడా నీరు ఉండేలా ఏర్పాటు చేయాలని అధికా రులను ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్, పారిశుద్ధ్య, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ రాజు, ఈఈ లక్ష్మ ణ్, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఏసీపీ చక్రపాణి, కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు.

- **చర్లపల్లి:** డివిజన్ పరిధిలోని ఈసీనగర్ కమ్యూనిటీ హాల్ లో వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా చర్లపల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కుషాయిగూడ డివిజన్ ఏసీపీ మహేశ్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మం డపాల వద్ద అనుమానితులు, అనుమానా స్పద వస్తువుల పట్ల జాగ్రత్తలు తీసుకొని పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నిమ్మజ్జన ఏర్పాట్లను మండప నిర్వాహకులు పోలీసులకు తెలియచేయాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శేఖర్, హరిందర్, నర్సింహరావు,పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.
- **ఉప్పల్:** వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉప్పల్ కార్పొరేటర్ రజితాపర మేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఉప్పల్ నల్ల చెరువులోని నిమజ్జన కొలను మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు.కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్‌రెడ్డి, నేతలు లక్ష్మణ్, రామృష్ణ, దేవిరెడ్డి, ఆగంరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ గణేశ్ ఉత్సవ సమితి ఇన్‌చార్జ్‌గా వి. సందీప్‌యాదవ్‌ను నియమిస్తూ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి. రావినూతల శశిధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఇన్‌చార్జిగా బాధ్యతలు రావడానికి సహకరించిన డివిజన్ నాయకులు మహేశ్, లక్ష్మణ్, నవీన్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు బుచ్చిరెడ్డి, ఉప్పల్ అసెంబ్లి కన్వీనర్ రెవెల్లి రాజు, కో, కన్వీనర్ చల్లా ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.
- **నేరేడ్‌మెట్:**నేరేడ్‌మెట్‌లోని ఓఫంక్షన్‌హాల్లో పీస్ కమిటీ సమావేశంలో నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడారు. గణేశ్ ఉత్సవాల్లో భాగంగా మండపాల నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
- **రామంతాపూర్** ఉప్పల్‌లో మంగళవారం గణేశ్ ఉత్సవ సమితి మండప నిర్వాహకుల సమావేశం జరిగింది. భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి రావినూతల శిశిధర్ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ ఉత్సవ సమితి కన్వీనర్ రాజు,కో కన్వీనర్లు శ్రీకాంత్,ఫణీందర్,రమేశ్,ఇన్‌చార్జి భరత్‌రెడ్డి,ఉప్పల్ డివిజన్ కన్వీనర్ వంశీ,శ్రీకాంత్,శంకర్‌గుప్తా, నవీన్,కార్తీక్, మురళీకృష్ణ ,సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నల్ల చెరువు వద్ద నిమజ్జన కొలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి, అధికారులు

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కీసర/శామీర్‌పేట, సెప్టెంబర్ 3 : శామీర్‌పేటలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సరసం మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బి.నర్సింహారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. శామీర్‌పేట మండలం, తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు శామీర్‌పేట మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు చెక్కుల అందజేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 11గంటలకు కల్యాణలక్ష్మిచెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గ్యామా తెలిపారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని అన్నారు.

కాప్రా సర్కిల్ ఈఈ హరిలాల్ బదిలీ

కాప్రా, సెప్టెంబర్ 3: కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ విభాగంలో పలు బదిలీలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు జీహెచ్ ఎంసీ ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాప్రా సర్కిల్ డిప్యూటీఈఈ (ఇన్‌చార్జి ఈఈ)హరిలాల్ బదిలీ అయ్యారు. ఆయనను ఉప్పల్‌సర్కిల్‌కు బదిలీ చేశారు. ఉప్పల్‌సర్కిల్ డిప్యూటీ ఈఈ (ఇన్‌చార్జి ఈఈ) నాగేందర్‌ను కాప్రాకు బదిలీ చేశారు. కూకట్‌పల్లిలో డిప్యూటీ ఈఈగా పనిచేస్తున్న బాలకృష్ణను కాప్రా సర్కిల్‌కు బదిలీ చేశారు. అలాగే కాప్రా డివిజన్ ఏఈఈ అభిషేక్‌ను అల్వాల్ సర్కిల్‌కు బదిలీ చేయగా, అల్వాల్ సర్కిల్‌లో ఏఈఈగా పనిచేస్తున్న మమతను కాప్రాకు బదిలీ చేశారు. అయితే ఈ బదిలీలు వినాయక నిమజ్జనాల అనంతరం అమలులోకి వస్తాయని అదే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కాప్రా సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్

కాప్రా, సెప్టెంబర్ 3: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సత్వరం చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జీహెచ్ఎంసీ ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కోరారు. మంగళవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జడ్సీ హేమంత్ కేశవ్‌పాటిల్ కాప్రా సర్కిల్ డీసీ జగన్, వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాప్రాసర్కిల్‌లోని డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధిపనులపై ఈ సందర్భంగా చర్చించారు. వాటిని సత్వరం మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలని జడ్సీని ఎమ్మెల్యే కోరారు. జడ్సీ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీ అశోక్‌రెడ్డి, ఈఈ హరిలాల్, కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

పతకాలను సాధించిన విద్యార్థులు

మేడ్చల్, సెప్టెంబరు 3: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో జరిగిన జాతీయ స్థాయికుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో మేడ్చల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. పట్టణంలోని ఓలివియో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 8 ఏండ్లలోపు విభాగంలో వీణ బంగారు పతకం, సృజన రజత పతకం, 10 ఏండ్లలోపు విభాగంలో నిఖిత కామాలి, హర్షిత బంగారు పతకం, 12 ఏళ్లలోపు విభాగంలో కీర్తి, హేమలత, సుహానా బంగారు పతకాలు, 14 ఏళ్లలోపు విభాగంలో అఖిల్ రజత పతకం సాధించారు.

నాలాలోల వ్యర్థాల తొలగింపు

వ్యర్థాలను తొలగిస్తున్న మున్సిపాలిటీ కార్మికులు

మేడ్చల్, సెప్టెంబర్ 3: వరద నీరు తగ్గడంతో పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపాలిటీ కార్మికులు బుధవారం తొలగించారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నిర్వహించిన పారిశుధ్య పనులను కౌన్సిలర్ ఉమానాగరాజు మంగవారం పర్యవేక్షించారు. కార్మికులు ట్రాక్టర్‌లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తరలించారు.

మ్యాన్‌హోల్స్‌ను సరి చేసి, వర్షపు నీరు యథావిధిగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ మందులను చల్లాలని కౌన్సిలర్ ఉమానాగరాజు వార్డు అధికారి, సిబ్బంది సూచించారు.

పోషణ మాసం ప్రారంభం

పిల్లలకు బొమ్మల పుస్తకాలను అందజేసిన సూపర్‌వైజర్ మణెమ్మ

ఘట్‌కేసర్,సెప్టెంబర్3: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ లక్ష్మీనర్సింహకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళారం పోషణ మాసం ప్రారంభమైంది. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మణెమ్మ,అంగన్‌వాడీ టీచర్లు బి.సబిత,పి. జ్యోతిలు పిల్లలు, తల్లుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రాంభించారు.చిత్రమైన బొమ్మలు ఉన్న పుస్తకాలను పిల్లలకు అందజేశారు. అంగన్‌వాడీల్లో జరుగుతున్న పోషకవారంలో భాగంగా చిరుధాన్యాలలోని పోషకాల గురించి తల్లులకు వివరించారు.

నీరు కలుషతం కాకుండా చర్యలు తీసుకోవాలి

పీర్జాదిగూడ, సెప్టెంబర్3: కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్‌లో కలుషిత నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్‌సింగ్ జలమండలి అధికారులుకు సూచించారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ జలమండలి ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాల పై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు భీంరెడ్డి నవీన్‌నెడ్డి, అనంతరెడ్డి, పిట్టల మల్లేష్, బచ్చరాజు, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

మామపై కత్తితో.. అల్లుడి దాడి..కేసు నమోదు

కీసర, సెప్టెంబర్ 3: మామపై అల్లుడు కత్తితో దాడిచేయగా, అల్లుడిపై కేసు నమో దైన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకా రం.. నాగారం మున్సిపాలిటీ సెంటర్‌లో ఉండే పత్తి యాదగిరి, సోమవారం రాత్రి దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని శ్రీ రామలింగేశ్వరకాలనీలో నివాసం ఉండే తన మామ అయిన అశోక్ ఇంటికి మద్యం తాగి వెళ్లాడు. అనంతరం కట్నం డబ్బుల విషయంలో తన మామతో గొడవకు దిగా డు. యాదగిరి తన వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో మామ అశోక్ కడుపులో పొడి చాడు. వెంటనే అశోక్ కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పత్తి యాదగిరిపై కేసు నమోదు చేశారు. ఈ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కూలిన వంతెన స్లాబ్.. కుంగిన చెరువు కట్ట రోడ్డు

చెరువు కట్టపై ఏర్పడిన గుంత, కట్టను పరిశీలిస్తున్న నీటిపారుదల శాఖ ఏఈ నిఖిత

మేడ్చల్, సెప్టెంబరు 3 : మేడ్చల్ పట్టణంలో పెద్ద చెరువు అలుగుపై నుంచి నీరు వెళ్లేందుకు నిర్మించిన వంతెన పక్కన ఉన్న స్లాబ్ కూలడంతో పారిశ్రామిక ప్రాంతం నుంచి పట్టణానికి కలుపుతూ ఉన్న చెరువు కట్ట రోడ్డు కుంగింది. ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారి లేనప్పుడు దాదాపు 40, 45 ఏండ్ల క్రితం చెరువు కట్టనే నాగపూర్ జాతీయ రహదారి ఉండేది. ఆ దారి మీదుగా వాహనాలరాకపోకలు జరిగేవి. క్రమంగా జనాభా పెరిగి, వాహనాల రాకపోకలు పెరగడంతో కట్టపై నుంచి దారిని మార్చారు. చెరువు కట్ట జాతీయ రహదారిగా ఉన్న సమయంలో పెద్ద చెరువు అలుగుపై ఉంచి పారే నీళ్లు కిందికి వెళ్లేందుకు దాదాపు 75, 80 ఏండ్ల కిందట రాళ్లతో వంతెను నిర్మించారు. ఆ వంతెన వాహనరాకపోకలకు అనువుగా లేకపోవడంతో వంతెను వెడల్పు పెంచేందుకు సిమెంట్ స్లాబ్ ఏర్పాటు చేశారు. చాలా ఏండ్ల కింద స్లాబ్ నిర్మించడం, వాహనాల రాకపోకలు అధికమవడం, నీటి ఒత్తిడిని పెరిగిన కారణంగా స్లాబ్ కూలింది. దీంతో దారిపై పెద్ద గుంత ఏర్పడి, రోడ్డు కుంగింది. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. అధికారులు ఉదయాన్నే మేడ్చల్ చెరువు కట్ట వద్దకు చేరుకొని, పరిశీలించారు. చెరువు కట్టపై రాకపోకలు నిలిపివేశారు. నీటిపారుదల శాఖ డీఈఈ శ్రీనివాస్ ఏఈ నిఖిత, మున్సిపాలి కమిషనర్ నాగిరెడ్డి తదితరులు పెద్ద రంధ్రం పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. గుంతతో చెరువు కట్టకు గానీ, చెరువు గానీ, అలుగు గానీ ఎలాంటి ఇబ్బంది లేనట్టు గుర్తించారు. రాళ్లతో నిర్మించిన వంతెన బలంగా ఉందని, దానికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. పక్కన సిమెంట్‌తో నిర్మించిన స్లాబ్ మాత్రమే కూలిందని, దాన్ని తిరిగి మరమ్మతు చేయవచ్చని తెలిపారు. కాగా త్వరలో వినాయక నిమజ్జనాలు జరుగనున్న దృష్ట్యా వెంటనే మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు కలెక్టరేట్‌లో మీడియా వర్క్‌షాప్

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్: భారత ప్రభుత్వం (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో పత్రికా విలేకరులకు వార్తాలాప్ అనే అంశంపై మీడియా వర్క్‌షాపును నిర్వహిస్తున్న డీపీఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ఈటల రాజేందర్, గౌరవ అతిథిగా కలెక్టర్ గౌతమ్ విచ్చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులకు సైబర్ క్రైమ్, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తామని, పత్రిక విలేకరులు హాజరుకావాలని సూచించారు.

వారాంతపు సంతలో అప్రమత్తంగా ఉండాలి

కీసర, సెప్టెంబర్ 3: వారాంతపు సంతలో కూరగాయల విక్రయందారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకటయ్య సూచించారు. మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే వారాంతపు సంత కోసం ప్రజలకు, కూరగాయల వినియోగదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చైన్ స్నాచర్లు ఎక్కువగా ఉన్నారని, ప్రధానంగా మహిళలు మార్కెట్‌కు వచ్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

జవహర్‌నగర్, సెప్టెంబర్ 3: పేకాట స్థావరంపై జవహర్‌నగర్ పోలీసులు దాడి చేశారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ డెంటల్ కాలేజీ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ మేరకు ఎస్సై నర్సిరెడ్డి సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి పట్టుకున్నారు. నిందితులైన వడపు రామకృష్ణ, వంగూరి శ్రీనివాస్, సయ్యద్ ఇక్బాల్, లోన చిట్టిబాబులను అరెస్ట్ చేసి, రూ. 1,16480, 4సెల్‌ఫోన్లు, 6సెట్ల ప్లేయింగ్‌కార్డ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాణించడం అభినందనీయం

జవహర్‌నగర్, సెప్టెంబర్ 3: ఇటీవల యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లిలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జవహర్‌నగర్‌కు చెందిన చిరంజీవి వెయిట్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్, సీనియర్ విభాగంలో సిల్వర్ మెడల